క్లుప్తంగా

ప్రత్యేక అలంకరణలో విజయగణపతి



విజయగణపతి

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాలకొండ రోడ్డులో విజయగణపతి ఆలయంలో మంగళ వారం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషే కాలు నిర్వహించారు. అర్చకులు పెంట శ్రీధర్ శర్మ, సూర్యనగేష్ శర్మల ఆధ్వర్యంలో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

వైఎస్సార్ స్మారక క్రికెట్ టోర్నీ ప్రారంభం



బ్యాటింగ్ చేసి టోర్నీ ప్రారంభిస్తున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: అల్లినగరంలో మంగళవారం స్థానిక యువత ఆధ్వర్యంలో వైఎస్సార్ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి మంగళవారం ప్రారంభించారు. తనవంతుగా రూ.20 వేల ఆర్థిక సాయాన్ని నిర్వాహకులకు అందజే శారు. టోర్నీలో జిల్లా నుంచి 49 జట్లు పాల్గొంటున్నాయి. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు మురళీధర్‌బాబా, తుగటి రమణ, కూనపు నరసింహారావు తది తరులు పాల్గొన్నారు.


చిన్నారి వైద్యానికి సాయం



సాయం అందజేస్తున్న వాట్సాప్ గ్రూప్ సభ్యులు

శ్రీకాకుళం: నగరంలోని బొందిలీపురంలో ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తరుణ్ రెడ్డి, మైథిలీ దంపతుల కుమార్తె వైద్యం కోసం ఆర్థిక సహాయం చేసేందుకు పలువురు ముందుకు వస్తున్నారు. చిన్నారి అనారోగ్య పరిస్థితి తెలుసుకున్న నగరానికి చెందిన బాస్ ఈజ్ బ్యాక్, పవర్ ఆఫ్ శ్రీకా కుళం వాట్సాప్ గ్రూపుల్లోని సభ్యులు స్పం దించారు. మంగళవారం ఆస్పత్రికి వెళ్లి కుటుంబ సభ్యులకు రూ.30 వేలు అందజే శారు. కార్యక్రమంలో తైక్వాండో శ్రీను, చిన్నీ ఫ్లెక్స్ జి.వెంకటేశ్వరరావు, ఎం.సుధీర్ వర్మ, వైశ్యరాజు మోహన్, పెయ్యల చంటి తదిత రులు పాల్గొన్నారు.


సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ

ఎచ్చెర్ల క్యాంపస్: చిలకపాలెంలో రూ.4 లక్షలు మండల పరిషత్ నిధులతో చేపడు తున్న సిమ్మెంట్ రోడ్డు పనులను ఎంపీపీ మొదలవలస చిరంజీవి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణంలో నాణ్యతా ప్రమా ణాలకు ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. కార్య క్రమంలో స్థానిక నాయకులు డొంక వెంకటర మణ, డొంక సన్యాసప్పడు, అప్పురుబోతు వెంకునాయుడు పాల్గొన్నారు.

కార్మికుల ఆర్థిక సాయం



పుణ్యవతికి సాయాన్ని అందజేస్తున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు: బ్రెయిన్ ట్యూమర్‌తో శస్త్ర చికిత్స చేసుకున్న ఉద్దానం రామక్రిష్ణాపురం గ్రామానికి చెందిన పుచ్చ పుణ్యవతికి సౌదీ, గల్ఫ్ కార్మికులు అండగా నిలిచారు. పుణ్యవతి నిరుపేద కావడంతో కుటుంబ పోషణ కష్ట మైంది. దీంతో విదేశాల్లో ఉన్న లింగూడు సోమేశ్వరరావు, కారాడ కామరాజు, తామాడ దుర్యోధనరావు, పుచ్చ లక్ష్మీనారాయణ తదిత రులు ముందుకొచ్చారు. గల్ఫ్‌లో రూ.31 వేలు సేకరించి ఆమెకు గ్రామపెద్దల సమక్షం లో మంగళవారం అందజేశారు. కార్యక్రమం లో సర్పంచ్ చింత హేమారావు, మాజీ సర్పం చ్ చింత నారాయణమూర్తి పాల్గొన్నారు.

మేలు చేసే ప్రభుత్వానికి అండగా నిలవాలి

- వలంటీర్ల సేవలు అభినందనీయం
- మంత్రి ధర్మాన ప్రసాదరావు



గార: వలంటీర్‌కు ప్రశంసాపత్రం అందిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

గార: వలంటీర్ల సేవలు అభినందనీయమని, అం దుకే ఏడాదికోసారి సన్మానించుకుంటున్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. గార మండలం శ్రీకూర్మం పంచాయతీ పరిధిలోని నాలుగు సచివాలయ వలంటీర్లను మం గళవారం వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలంటీర్లు కుటుంబ సభ్యుల్లా కలిసి పనిచేస్తూ ప్రభుత్వ లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేస్తూ ప్రభుత్వానికి మంచిపేరు తీసుకువచ్చార న్నారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలకు చెప్పడంలో తప్పులేదన్నారు. పథకాలను చేరువ చేసే విషయమై బాగా పనిచేస్తూ ప్రజలకు ధైర్యం కలిగించారని, తద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. మేలు చేసే ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. గ్రామస్థా యిలో సచివాలయాల ఏర్పాటుతో పరిపాలనను మీ గ్రామానికే తీసుకువచ్చామన్నారు. శ్రీకూర్మంలో చాలా పనులు మన హయాంలో జరిగాయని, మిగిలినవి కూడా పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమం లో ఎంపీపీ గొండు రఘురామ్, సర్పంచ్ గోరు అనిత, ఏఎంసీ చైర్మన్ మూకాళ్ల తాతబాబు, బరాటం నాగేశ్వరరావు, అంధవరపు బాలకృష్ణమూ ర్తి, బరాటం శ్రీధర్, పీస గోపి, పీస శ్రీహరిరావు, ముంజేటి కృష్ణమూర్తి, మార్పు పృథ్వీరాజ్, యాళ్ల నారాయణ, తాన్నె అప్పలరాజు, ముద్దాడ గోవింద రావు, పెదలాపు శ్రీరాములు, ఊట అప్పల నాయుడు, గంగు రామారావు, అనుపోజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం పీఎన్ కాలనీ: వలంటీర్లకు సన్మానిస్తున్న దృశ్యం

వలంటీర్ల సేవలు అభినందనీయం..

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ప్రజల ముంగిటకే అన్ని రకాల సేవలు అందించడంలో వలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని వైఎస్సార్‌సీపీ నాయకుడు పైడి రాజారావు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని పీఎన్‌కాలనీలో మంగళవారం వలంటీర్లకి వం దనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దూరదృష్టితో ఆలోచించి వలంటీర్లను నియమించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నారని చెప్పారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో వలంటీర్లు ఇంటింటికి వెళ్లి రేషన్, మందులు వం టివి అందించి ప్రత్యక్షదైవంలా ప్రజల ప్రాణాలు కాపాడారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పప్పల సూర్యారావు, బగాది కృష్ణ, పైడి నరేష్, పొన్నాడ భాను, మట్ట రమణ, కింతలి రమణ, సన్నిబాబురెడ్డి, కనపల తేజ తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పాలన

- గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కిరణ్



లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రజా సంక్షేమం, పేదరికం నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగు తోందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఎచ్చెర్ల మండలం పొన్నాడ గ్రామ సచివా లయం-1 పరిధి పొన్నాడ గ్రామంలో మంగళ వారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించారు. రేషన్ కార్డుల వారీగా లబ్ధిదారులకు వర్తించిన పథకాల బ్రోచర్లు అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పా రు. నవరత్నాలు అమలుతో అర్హులందరికీ ప్రయో జనం చేకూరిందని తెలిపారు. టీడీపీ పాలనలో ఒక వర్గానికే ప్రభుత్వ పథకాలు వచ్చేవని, జన్మభూమి కమిటీలు పెత్తనం చెలాయించేవని గుర్తు చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప పాదయా త్రలో పేదల కష్టాలు తెలుసుకొని సంక్షేమ పథకా అమలు చేస్తున్నారని వివరించారు. ప్రభుత్వ పథ కాలు ప్రజలకు చేరటంతో ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయని విమర్శించారు. ఎన్ని పార్టీలు పొత్తు పెట్టుకున్నా, రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్ సీపీ అధికా రంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి, ఎంపీడీఓ కుమార్ పట్నాయక్, నాయకులు మూగి శ్రీరాములు, నేతింటి నీలం, నక్క కృష్ణమూర్తి, సర్పం చ్ ఎస్.యమున, ఎంపీటీసీ సభ్యులు అల్లు తులసమ్మ, పప్పల రాజేశ్వరి, నాయకులు అల్లు తుల సీరావు, కునుకు కన్నప్పడు, గంగు ఎర్రన్నాయుడు, కరగాన గణేష్, మండల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

శానిటేషన్ కార్మికుల నిరసన



నిరసన తెలియజేస్తున్న శానిటేషన్ కార్మికులు

శ్రీకాకుళం: అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న సీఎస్ఆర్ ఎంవో శంకరరావుపై విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని రిమ్స్ శానిటేషన్ కార్మికులు మంగళ వారం నిరనసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు విలేకర్లుతో మాట్లాడుతూ కృష్ణ కన్‌స్ట్రక్షన్ ఏజెన్సీ ఆధ్వర్యంలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మి కుల పట్ల సీఎస్ఆర్‌ఎంవో అసభ్యకరంగా ప్రవర్తించ డం, దూషించడం, తమ అనుమతి లేకుండా ఆహార బ్యాగులను తనిఖీ చేయడం, ఫొటోలు తీయడం వంటివి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనం తరం ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్‌తో పాటు పోలీసులకు లిఖిత పూర్వకంగాఫిర్యాదు చేశారు. పోలీసులు ఆస్పత్రికి రాగా.. శానిటేషన్‌సి బ్బందికి, శంకరరావు మధ్య వాగ్వాదం జరిగింది. ఈ సమయంలో సూపరింటెండెంట్ కలగజేసుకుని ఇరువర్గాలకు సమన్వయం కుదిర్చారు.

ఆంజనేయునికి విశేష పూజలు



పూజలందుకుంటున్న ఆంజనేయస్వామి

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని బాయమ్మతోటలో నూతనంగా నిర్మించిన సంజీవ రాయ ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. కార్యక్రమంలో అర్చకులు జాడ గణపతి శాస్త్రి, కాశిన వెంకటేశ్వ రరావు, పూర్ణచంద్రదాస్, రెడ్డి రవికుమార్, పి.నిరంజన్, యు.త్రినాధరావు, నవీన చం ద్రుడు, కాశిని రమణమ్మ, ఉషా, ప్రసన్న గాయత్రి, ప్రవీణ్ పాల్గొన్నారు.

ముగిసిన అసిరితల్లి పండగలు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల గ్రామంలో ఈ నెల 20న ప్రారంభమైన గ్రామ దేవత అసిరితల్లి ఉత్సవాలు మంగళవారంతో ముగిశాయి. అమ్మవారి ఆలయంలో పది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన వినోద, సాంస్కృతిక కార్యక్ర మాలు అలరించాయి.

జూన్‌లోగా గృహాలు పూర్తి చేయాలి

కోటబొమ్మాళి: జూన్ నెలాఖరులోగా జగనన్న గృహాల నిర్మాణాలు పూర్తయ్యేలా అధికారులు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు కృషి చేయాలని హౌసింగ్ ఈఈ రెడ్డి అనంతరావు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో గృహ నిర్మాణాలపై సిబ్బం దితో సమీక్షించారు. డీఈ సీతారామయ్య, ఏఈలు పాపినాయుడు, నర్సింగరావు పాల్గొ న్నారు.

ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం



అరిణాంఅక్కివలసలో నినాదాలు చేస్తున్న కార్మికులు

ఎచ్చెర్ల క్యాంపస్: కార్మికుల హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలు అవసరమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎస్.వి.రమణ అన్నారు. అరిణాం అక్కివ సలో మంగళవారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సీఐటీయూ 53వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహిం చారు. సీఐటీయూ పతాకం ఎగురవేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ 1970 మే 30న సీఐ టీయూ ఆవిర్భవించిందన్నారు. అన్ని కార్మిక యూనియన్లను ఏకం చేసి కార్మికుల హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తోందన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని, వీటిని ఐక్యంగా ఎదుర్కోవాల్సిన అవ సరం ఉందని చెప్పారు. కార్యక్రమంలో యూని యన్ నాయకులు శ్రీనిబాబు, సంతోష్, అశోక్, సురేష్ పాల్గొన్నారు.

కల్యాణోత్సవాలకు ధ్వజారోహణ



ఉమారుద్ర కోటేశ్వరాలయంలో ధ్వజారోహణ పూజలు

శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలోని గుడివీధి ఉమా రుద్ర కోటేశ్వరస్వామి ఆలయంలో కల్యాణ వేడు కలు మంగళవారం ధ్వజారోహణతో ప్రారంభమ య్యాయి. అర్చకులు ఆరవెల్లి శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో స్వామికి విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవ చనం, విశ్వక్సేన పూజ, పరిషత్, రక్షాకంకణ ధార ణలు, ధ్వజారోహణం సంప్రదాయబద్ధంగా నిర్వ హించారు. కార్యక్రమంలో అర్చకులు ఆరవెల్లి హరి బాబు, చంద్రశేఖరశర్మ, అధికారులు, లలితా మం డలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. కొన్నావీధిలోని భీమేశ్వరాలయంలో అర్చకుడు గంట చిన్న రామ మూర్తి, ఈవో సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో కల్యాణో త్సవాలు ధ్వజారోహణతో ప్రారంభమయ్యాయి. చిన్నబజారులోని వేంకటేశ్వరస్వామి దేవాలయం లో అర్చకులు రేజేటి శ్రీనివాసాచార్యులు ఆధ్వ ర్యంలో ధ్వజారోహణ జరిగింది. బ్యాంకర్స్ కాల నీలోని శివబాలజీ ఆలయ వార్షికోత్సవంలో భాగం గా కల్యాణ వేంకటేశ్వర స్వామి, అమరనాథేశ్వర స్వామి వార్షిక తిరుక్కల్యాణ మహోత్సవాలు ధ్వజారోహణతో ప్రారంభమయ్యాయి. గోపినం బాళ్ల వేంకట సీతారామాచార్యులు, నేతేటి మారుతీ ప్రసాద్‌శర్మ అర్చకత్వంలో కల్యాణ వేడుకలు ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు జి.తుల సీరావు, మహేష్‌చంద్ర సామంత్, ఆర్‌వీఎస్ఎస్. శర్మ తదితరులు పాల్గొన్నారు.



శివ బాలాజీ ఆలయంలో..



దూదివారి వేంకటేశ్వరాలయంలో..

శివారు భూములకు సాగునీరు

జలుమూరు: ఉపాధి హామీ పథకం అధికారులతో సమన్వయం చేసుకుని వంశధార ఓపెన్ హెడ్, 18 ఆర్, 10 ఆర్, 19 ఆర్, 20 ఆర్ కాలువలతో పాటు అనుబంధ కాలువల్లో పూడికలు తీసి శివారు భూములు సాగునీరు అందించనున్నామని ఎంపీపీ వాన గోపి అన్నారు. మంగళవారం ఉపాధి కార్యాలయంలో ఉపాధి, వంశధార అధికారులతో సమావేశం నిర్వహిం చారు. ఖరీఫ్ సీజన్‌లో సాగునీరు అందిచేందుకు కాలువల్లో ఉన్న గుర్రపు డెక్క, పిచ్చి మొక్కలు తొలగిస్తామన్నారు. నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సహకారంతో అవసరమైనచోట మండల పరిషత్ నిధులు వెచ్చించి రైతులకు సాగునీటి ఇబ్బందులు తొలగిస్తామన్నారు. ప్రధానం గా ఉపాధి క్షేత్ర స్థాయి, సాంకేతిక సిబ్బంది చొరవ చూపాలన్నారు. వీటితో పాటు 22 ఆర్, 13 ఆర్, 14 ఆర్ కాలువలు, అనుబంధ కాలువల పనులు కూడా చేస్తామన్నారు. వంశధార డీఈఈ బగ్గు సత్యనారాయణ, అల్లాడ సొసైటీ అధ్యక్షుడు ఎం.శ్యామలరావు, మండల సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దామ మన్మథరావు, ఏపీఓ, ఈసీ పట్ట సోమేశ్వరరావు, ఏఈలు దాలయ్య, శ్యామ్, పరిషత్తుబాబు, సర్పంచ్‌లు బొమ్మాళి ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు కోన దామోద రరావు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే లక్ష్యంగా నాలుగేళ్ల పాలన



జి.సిగడాం: సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరమణ

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రజాసంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రం లో నాలుగేళ్ల పాలన సాగిందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఎచ్చెర్ల మండలం పొన్నాడ గ్రామంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పాటై నాలుగేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలతో ఆనందం పంచుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన నుంచి ప్రజాసంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగారని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 98 శాతం అమలు చేశామని తెలిపారు. 14ఏళ్ల పేద ప్రజలను విస్మరించిన చంద్రబాబు ఎన్ని హామీలు గుప్పించినా ప్రజలు నమ్మరని చెప్పారు. అధికారం లో ఉన్నప్పుడు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఎందుకు కల్పించలేదని, నిరుద్యోగులకు ఉద్యో గాలు ఎందుకు ఇవ్వలేదని, రైతులకు కనీసం ఉచిత విద్యుత్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. మళ్లీ జన్మభూమి కమిటీల పాలనను ప్రజలు కోరు కోవడం లేదని స్పష్టం చేశారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందజేసే వైఎస్సార్ సీపీకే ప్రజలు మద్దతు ఇస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి, జెడ్పీటీ సీలు మీసాల సీతంనాయుడు, కాయల రమణ, నాయకులు రొక్కం బాలకృష్ణ, మీసాల వెంకట రమణ, బూరాడ వెంకటరమణ, నేతింటి నీలం తది తరులు పాల్గొన్నారు.

- జి.సిగడాం: పేదరిక నిర్మూలనే ధ్యేయంగా దళా రుల ప్రమేయం లేకుండా లబ్ధిదారులకే నేరుగా పథ కాలు అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డికే దక్కుతుందని మండల పరిషత్ ప్రత్యేకాహ్వా నితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, పార్టీ మండల అధ్యక్షులు బూరాడ వెంకటరమణ అన్నారు. మంగళవారం జి.సిగడాం లో వారు విలేకరులతో మాట్లాడుతూ పేదరికం నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వ పాలన సాగుతోంద న్నారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, వ్యవసాయశాఖ సలహా మం డలి చైర్మన్ మక్క వెంకటిసాయి, వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు, సహకార సంఘం అధ్యక్షుడు ఏర్నేన ప్రకాశరావు, పల్లేటి సన్యాసిరావు, జిల్లా సెం ట్రల్ బ్యాంకు మాజీ డైరెక్టర్ తిరుమరెడ్డి గౌరీశంక రావు, కంది సాయికిరణ్, సర్పంచులు ముద్దాడ గౌరీ, బుడారి లక్ష్మణరావు, చిత్తిరి మోహన్, భూపతి సురేష్ కుమార్, చందక సతీష్, వాన వెంకటరామణ, డకర కృష్ణ చిక్కాల ధర్మారావు, టంకాల సత్యనారాయణ, మక్క శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నాలుగేళ్ల పాలనలో అద్భుత పథకాలు

జి.సిగడాం: బడుగు బలహీన వర్గాలను ఆదుకునేం దుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అద్భుత పథకాలు అమలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. మంగళ వారం మండలం సంతవురిటి, జి.సిగడాం గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడారు. జగనన్న హయాంలో ప్రతిపేదవాడికీ సంక్షేమ ఫలాలు చేరాయన్నారు. కార్యక్రమంలో వైఎ స్సార్ సీపీ నాయకులు, విశ్రాంతి ఏపీటీఎఫ్ మండశా మాజీ అధ్యక్షుడు చందనాల రామకృష్ణ రంగారావు, మహంతి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఘంటసాల జీవితం అజరామరం



రచయిత జగదీష్‌ను సత్కరిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు



ఘంటసాల నాటక ప్రదర్శన

శ్రీకాకుళం కల్చరల్: అమరగాయకుడు ఘంటసాల జీవితచరిత్రను దృశ్యరూపంలో చూపిస్తున్న కళాకా రులు అభినందనీయులని రాష్ట్ర రెవెన్యూ శాఖ మం త్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. స్థానిక బాపూజీ కళామందిర్‌లో శ్రీసుమిత్రా కళాసమితి ఆధ్వర్యంలో ఘంటసాల శతజయంతి సందర్భంగా ఘంటసాల జీవితచరిత్ర నాటక ప్రదర్శనను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ జీవిత చరిత్రను చదవడం కన్నా దృశ్యరూ పంలో చూడడం వల్ల మనసుకు హత్తుకుంటుంద న్నారు. మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన కళాస మితికి, నాటిక ప్రదర్శనకు కారకులైన డాక్టర్ నిక్కు అప్పన్నను అభినందించారు. నాటక రచ యిత భాస్కరుని సత్య జగదీష్‌ను ఘనంగా సత్క రించారు. కార్యక్రమంలో సుమిత్రా కళా సమితి అధ్య క్షులు ఇప్పిలి శంకరశర్మ, నక్క శంకరరావు, మండవి ల్లి రవి, కిల్లాన ఫల్గుణరావు, దండుగుల పార్థసారథి, కె.మురళీధర్, తిమ్మరాజు నీరజ, కె.సురేష్, మల్లె మొగ్గల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నాటక ప్రదర్శన..

హైదరాబాదు, స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన శ్రీసాయి సంతోషి నాట్య మండలి సురభి వారి ఆధ్వర్యంలో ప్రదర్శించిన 'ఘంటసాల జీవిత చరిత్ర నాటక ప్రద ర్శన' ఆద్యంతం చక్కగా సాగింది. ఘంటసాల తాను నేర్చుకున్న సంగీతం, ఇచ్చిన ప్రదర్శనలు తదితర అంశాలను చక్కగా ప్రదర్శించారు. 25మం ది కళాకారులు పాల్గొన్నారు.

బాలల్లో సృజనాత్మకత గుర్తించాలి



శ్రీకాకుళం అర్బన్: నీతిపద్యాలు ఆలపిస్తున్న బాలలు



ఎచ్చెర్ల క్యాంపస్: నృత్య పోటీల్లో చిన్నారులు



రణస్థలం: పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం



లావేరు: మాట్లాడుతున్న రిసోర్సుపర్సన్ శ్రీనివాసరావు

శ్రీకాకుళం అర్బన్: బాలల్లో దాగి ఉన్న సృజనాత్మక తను గుర్తించేందుకు వేసవి శిక్షణా శిబిరాలు ఎంత గానో ఉపయోగపడతాయని బాల కథానిలయం అధ్యక్షుడు, ఉపాధ్యాయులు భోగెల ఉమామహేశ్వ రరావు అన్నారు. బలగ శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా మంగళవారం విద్యార్థులు, బాలలకు నీతి పద్యాలు, నీతి కథలు చెప్పి ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో గ్రంథా లయాధికారి పి.ఉగ్రసేను, సహాయకురాల కె.అనిత పాల్గొన్నారు.

- ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా పిల్లలకు నృత్య పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అం దజేశారు.
- రణస్థలం: రణస్థలం శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు పత్రికా పఠనం, ఆటల పోటీలు నిర్వ హించారు. గ్రంథాలయాధికారి పి.వరలక్ష్మి, సిబ్బం ది పాల్గొన్నారు.
- లావేరు: విద్యార్థులు సెల్‌ఫోన్, టీవీలకు దూరం గా ఉండాలని రిసోర్సు పర్సన్ ఆరంగి శ్రీనివాస రావు అన్నారు. మురపాక శాఖ గ్రంథాలయంలో మంగళవారం వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎం.శ్రీనివాస రావు, సహాయకుడు పి.షణ్ముఖరావు, విద్యార్థులు పాల్గొన్నారు.